
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 10-01-2026 సంపుటి : 1 సంచిక : 120 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar






తెలంగాణ ప్రజలందరికీ శుభవార్త.. వారందరికీ మరోసారి అవకాశం..

## ప్రభుత్వం కీలక నిర్ణయం..!!

- ధరణి వెబ్ పోర్టల్ వల్ల ఏర్పడిన భూసమస్యల పరిష్కారానికి నడుం బిగించింది
- వీలైనంత త్వరగా ధరణిలో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కరించింది
- ఈ గడువులోగా ధరణిలో తప్పుగా నమోదైన భూముల వివరాలను మార్చుకోవచ్చు
- రైతులందరూ భూభారతి కార్యక్రమం ద్వారా సులభంగా తప్పులు సరిద్దుకోవచ్చు
- గతంలో ఇందుకోసం రైతులకు ఇచ్చిన గడువు ఇటీవల ముగిసింది
- తెలంగాణ ప్రభుత్వం భూభారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది

రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చేలా మరో నిర్ణయం తీసుకుంది. భూముల వివరాల్లో తప్పులను సరిద్దుకునేందుకు గడువు పొడిగించింది. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా తప్పులను సరిదిద్దుకోవచ్చు. ఆ పోర్టల్‌లోకి వెళ్లి అప్లై చేసుకోవచ్చు. అలాగే మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

సంక్రాంతి పండుగ వేళ తెలంగాణలోని రైతులకు ఊరటనిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి వెబ్ పోర్టల్ వల్ల ఏర్పడిన భూసమస్యల పరిష్కారానికి నడుం బిగించింది. వీలైనంత త్వరగా ధరణిలో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కరించి రైతుల ఇబ్బందులను తీర్చేందుకు మరింత సమయమిచ్చింది. ఇందులో భాగంగా ఏప్రిల్ 13 వరకు ప్రభుత్వం గుడువు పొడిగించింది. ఈ గడవులోగా ధరణిలో తప్పుగా నమోదైన భూముల వివరాలను మార్చుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. సాంకేతిక, రి కార్డు పరమైన తప్పులను రైతులు సరిది ద్దుకోవచ్చని తెలిపింది. రైతులందరూ భూభారతి కార్యక్రమం ద్వారా సుల భంగా తప్పులు సరిద్దుకోవచ్చని రేవంత్ సర్కార్ వెల్లడించింది.

**రైతులకు బెనిఫిట్...** ఒకరి భూమి మ రొక పేరు మీదకి వెళ్లడం, సర్వే నెంబర్లు తప్పుగా పడటం, భూమి విస్తీర్ణంలో తేడాలు పడటం, నిషేధిత జాబితాలో ఉండటం వంటి

..2వ పేజీలో



ఇరుసుమండ బ్లోఅవుట్..


నాలుగో రోజూ ఎగసిపడుతున్న

## మంటలు

కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద ఓఎన్‌జీసీ బావిలోసంభవించిన బ్లోఅవుట్ ఇంకా అదుపులోకి రాలేదు. వరుసగా నాలుగో రోజూ అగ్నికీలలు ఎగసిపడుతూనే ఉన్నాయి. ఈ నెల 5న బ్లోఅవుట్ జరిగినప్పుడు భారీ మంటలు రాగా.. ప్రస్తుతం ఉధృతి తగ్గింది. ప్రమాద స్థలానికి 10 మీటర్ల దగ్గరకు వెళ్లి సిబ్బంది నియంత్రణ చర్యలు చేపడుతున్నారన్నారు. మంటల్ని అదుపు చేసేందుకు నీటిని విరజిమ్మే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోంది. మంటలు పూర్తిగా ఆర్పేందుకు మరికొన్ని రోజుల సమయం పట్టే అవకాశం ఉంది

ఏపీలో స్కూల్ విద్యార్థులకు

## బిగ్ రిలీఫ్..!!



ప్రభుత్వం మరో

కొత్త కార్యక్రమం..

రాష్ట్రవ్యాప్తంగా అమలు..

విద్యా వ్యవస్థలో

నూతన మార్పులకు

ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది

..2లో..

ఏపీ ప్రజలందరూ ఎగిరి గంతేసే వార్త..

సామాన్యుడి సొంతింటి కల

# సాకారం..!!





ఏపీ ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శుభవార్త అందించాయి

- ఒక్కొక్కరి అకౌంట్లోకి రూ.2.50 లక్షలు.. సంక్రాంతి వేళ పండగే..
- సొంతిల్లు కట్టుకోవాలనుకునేవారికి ఉపశమనం లభించింది
- ఇళ్లు మంజూరు అయిన తర్వాత లబ్దిదారులు నిర్మించుకోవాల్సి ఉంటుంది
- ఇంటి నిర్మాణం సాగుతున్న కొద్ది నిధులను అకౌంట్లలో ప్రభుత్వం జమ చేస్తూ ఉంటుంది
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి లబ్దిదారులకు రూ.2.5 లక్షలు మంజూరు చేయనుంది

2లో



సొంతిల్లు కట్టుకోవాలనే ఆశ ప్రతీఒక్కరికీ ఉంటుంది. సొంతింటి కలను సాధించుకు నేందుకు డబ్బులు కూడబెట్టుకుంటూ ఉంటారు. కొత్త ఇంటిని నిర్మించుకోవాలంటే లక్షలు ఖర్చవుతాయి. సామాన్యులకు ఇది భారంతో కూడుకున్నది. దీంతో సామాన్యుడి సొంతింటి కలను సాకారం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెడుతున్నాయి. కొన్ని పథకాలను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా అమలు చేస్తోండగా.. కేంద్ర ప్రభుత్వంతో కలిసి మరి కొన్ని పథకాలను రాష్ట్రాలు అమలు చేస్తో న్నాయి. ఇందులో భాగంగా కేంద్ర ప్రభు త్వంతో కలిసి ఏపీ ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కోసం గత నెలలో ప్రజల నుంచి దరఖాస్తులు ఆ హ్వానించింది. డిసెంబర్ 14 వరకు దరఖాస్తు చేసుకోవా ల్సిందిగా సూచించగా.. ఈ పథకం కింద లబ్ది పొందేం దుకకు దాదాపు 60 వేల మందికిపైగా అప్లికేషన్స్ పెట్టుకున్నారు.

**వచ్చే నెలలో ఇల్లు మంజూ రు..** దరఖాస్తులను పరిశీలిస్తు న్న అధికారులు.. లబ్దిదారుల ను గుర్తించేందుకు క్షత్రస్థాయి లో సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వే జనవరిలో పూర్తి కానుం డగా.. వచ్చే నెలలో అర్హులైన వారికి పీఎం అవాస్ యోజన పథకం కింద ఇళ్లను మంజూరు చేయనున్నారు. ఇళ్లు మంజూరు అ యిన తర్వాత లబ్దిదారులు నిర్మిం చుకోవాల్సి ఉంటుంది. ఇంటి ని ర్మాణం సాగుతున్న కొద్ది నిధులను అకౌంట్లలో ప్రభుత్వం జమ చేస్తూ ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు కలిసి లబ్దిదారులకు రూ.2.5 లక్షలు మంజూరు చేయనుంది. సొ ంత స్థలం ఉండి ఇల్లు కట్టుకో వాలనుకునేవారితో స్థలం లేకుండా ఇల్లు నిర్మించుకోవాలన్నా ప్రభు త్వాం ఆర్థిక సాయం చేస్తుంది.

వైకాపా కుట్రలను సమర్థంగా...

# తిప్పికొట్టాలి..!!

వైకాపా మాదిరిగా రప్పారప్పా మన విధానం కాదు..

- ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి
- అభివృద్ధి-సంక్షమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి
- అందరూ ఏకతాటిపైకి వచ్చి అస్యత ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి
- ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి
- తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి
- పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలి
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్



**అమరావతి:** వైకాపా మాదిరిగా రప్పారప్పా మన విధానం కాదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు. "ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి-సంక్షమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అస్యత ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలి" అని లోకేశ్ అన్నారు.

పొట్టేలు బలిచ్చిన వైకాపా కార్యకర్తలతో

## జగన్ భేటీ

పార్టీ శ్రేణులు ఎవరూ భయపడవద్దు..

కేసులపై పార్టీ న్యాయ విభాగం అవసరమైన సహాయం అందిస్తోంది



**అమరావతి:** గత నెలలో తన పుట్టినరోజు సందర్భంగా గోపాలపురం నియోజక వర్గం తూర్పు చోడవ రంలో ఫ్లెక్సీ వద్ద పొట్టేలు బలి ఇచ్చిన వైకాపా కార్యకర్తలతో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ బుధవారం భేటీ అయ్యారు. పోలీ సులు ఎలాంటి కేసులు నమోదు చేశారు? అరెస్ట్ చేసి రోడ్డుపై నడిపించి తీసుకువెళ్లిన తీరును వారు జగన్‌కు వివరించారు. 'శ్రేణులు ఎవరూ భయపడవద్దు. కేసులపై పార్టీ న్యాయ విభాగం అవసరమైన సహాయం అందిస్తోంది. ప్రభుత్వ దన్నుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, వ్యవస్థలు దిగజార్చేలా వ్యవహరిస్తున్న పోలీసుల తీరు దారుణంగా ఉంది' అని జగన్ వారితో చెప్పారు. ఈ మేరకు ఆయన కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యకర్తలను గోపాలపురం వైకాపా ఇన్‌ఛార్జి, మాజీ హోంమంత్రి తానేటి వనిత తీసుకొచ్చారు.

# ఏపీలో స్కూల్ విద్యార్థులకు బిగ్ రిలీఫ్..!!

**ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమం.. రాష్ట్రవ్యాప్తంగా అమలు..విద్యా వ్యవస్థలో నూతన మార్పులకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది**

**ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల ఆరోగ్యానికి పెద్ద పీట వేయనుంది. స్కూల్స్‌లో విద్యార్థులు అనారోగ్యానికి గురైనా లేదా గాయపడినా వెంటనే చికిత్స పొందేలా స్కూల్‌లోనే ఏర్పాట్లు చేయనుంది. ఇందుకోసం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిధులు కూడా రిలీజ్ అయ్యాయి.**

విద్యా వ్యవస్థలో నూతన మార్పులకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. అందులో భాగంగా ఇప్పటికే పేరెంట్స్ మీటింగ్స్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రైవేట్ స్కూళ్లకు కూడా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దేందుకు అనేక కొత్త సదుపాయాలు ప్రవేశపెడుతోంది. మధ్యాహ్న భోజన పథకంలో కొత్త పదార్థాలు వడ్డించడంతో పాటు పిల్లలకు శుభ్రత పట్ల అవగాహన కల్పించేందుకు ఇటీవల ముస్తాబు అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో విద్యార్థుల కోసం గవర్నమెంట్ స్కూళ్లలో మరో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది.

**సిక్ రూమ్‌లు...** ప్రభుత్వ స్కూళ్లల్లో సిక్ రూమ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం స్కూల్స్‌లో ఒక ప్రత్యేక గది కేటాయిస్తారు. ఈ గదిలో ప్రథమ చికిత్స కిట్లు, మెడిసిన్స్,



వస్తువులు ఉంటాయి. పిల్లలు ఎవరైనా అనారోగ్యానికి గురైనప్పుడు లేదా గాయపడ్డప్పుడు వెంటనే ఇక్కడ ప్రాథమిక వైద్య సహాయం పొందవచ్చు. ఈ రూమ్‌ను మెడికల్, సిక్, నర్సు ఆఫీస్‌గా పిలవనున్నారు. పిల్లల ఆరోగ్యానికి పెద్ద పీట వేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 600కిపైగా పాఠశాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం సర్వశిక్ష అభియాన్ నిధులను వాడుకోనున్నారు. ఒక్కొ సిక్ రూమ్ కోసం సర్వశిక్ష అభియాన్ రూ.5 లక్షల చొప్పున నిధులు విడుదల చేసింది.

**మార్చి నాటికి ప్రారంభం..** 2026 మార్చి నాటికి ప్రభుత్వ స్కూల్స్‌లో వీటిని అందుబాటులోకి తీసుకురానుంది. ప్రస్తుతం తొలి దశలో 600 ప్రభుత్వ స్కూల్స్‌లో సిక్ రూమ్స్ నెలకొల్పనుండగా.. విడతల వారీగా అన్నీ స్కూళ్లల్లో ఏర్పాటుకు సిద్ధమవుతోంది. సిక్ రూమ్ ఏర్పాటు కోసం స్కూల్స్‌లో పెద్దగా ఉండే గదిని రెండుగా విభజిస్తారు. అందులో ఓ గదిలో ఈ సిక్ రూమ్ ఉంటుంది. స్థానిక ఆస్పత్రులతో కలిసి ఇక్కడ పిల్లలకు అరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు మెడికల్ టెస్టులు నిర్వహిస్తారు. దీని ద్వారా పిల్లల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తారు. ఇంతేకాకుండా టీచర్లు, ఆరోగ్య నిపుణులు, తల్లిదండ్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి సిక్ రూమ్ నిర్వహణ అప్పగించన్నారు. పరిశుభ్రత, మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## ఏపీ ప్రజలందరూ ఎగిరి గంతేసే వార్త..
# సామాన్యుడి సొంతింటి కల సాకారం..!!

(మొదటిపేజి తరువాయి)

ప్రభుత్వమే స్థలం కేటాయించి ఇంటికి రూ.2.5 లక్షల సాయం అందించనుంది.

**దరఖాస్తు ఎలా చేసుకోవాలి..?...** సీఎం ఆవాస్ యోజన పథకం కింద లబ్ధిపొందాలంటే



ముందుగా దరఖాస్తు పెట్టుకోవాలి. గ్రామ సచివాలయాల్లో ఉండే ఇంజినీరింగ్ సహాయకులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులతో పాటు పాటు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, ఉపాధి హామీ జాబ్ కార్డ్, ఇంటి స్థలం పత్రాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. అలాగే ఇంటి స్థలం లేనివారు రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, ఫొటోలు అందించాల్సి ఉంటుంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మీరు నిజంగా అర్హత కలిగినవారు అయితే ఇంటిని మంజూరు చేస్తారు. కాగా ఈ పథకానికి ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశముంది. ఇందుకోసం పీఎం ఆవాస్ యోజన వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది. అందులో వివరాలు పూర్తి చేసి డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత వచ్చే రిజిస్ట్రేషన్ నెంబర్ల ఆధారంగా మీరు స్టేటస్ తెలుసుకోవచ్చు.

## తెలంగాణ ప్రజలందరికీ శుభవార్త..
## వారందరికీ మరోసారి అవకాశం..
# ప్రభుత్వం కీలక నిర్ణయం..!!

**(మొదటిపేజి తరువాయి)** అన్నింటిల్లో రైతులు మార్పులు చేసుకోవచ్చు. గతంలో ఇందుకోసం రైతులకు ఇచ్చిన గడువు ఇటీవల ముగిసింది. అయినా రాష్ట్రంలో చాలామంది రైతులు ఇంకా ఇలాంటి సమస్యలతో బాధపడుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వం మరోసారి రైతులకు అవకాశం కల్పించింది. గతంలో ధరణి పోర్టల్‌లో 2.45 లక్షల పెండింగ్ దరఖాస్తులు ప్రభుత్వం దృష్టికి రాగా.. వాటిని అధికారులు పరిష్కరించారు. ఇప్పుడు మరోసారి తప్పులు సరిద్దుకునే అవకాశం ఇవ్వడంతో ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు బెనిఫిట్ జరగనుంది. తెలంగాణ ప్రభుత్వం భూభారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ ప్రొగ్రాం కింద గ్రామాల్లో ప్రత్యేక రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూమలు రీసర్వే నిర్వహిస్తోంది.

**తప్పులు సరిద్దుకోవడం ఎలా అంటే..?..** తమ భూములకు సంబంధించి ప్రభుత్వం రికార్డులు, డాక్యుమెంట్లలో తప్పుగా నమోదు అయి ఉంటే రైతులు వివరాలను మార్చుకోవచ్చు. ఇందుకోసం మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే భూభారతి పోర్టల్‌లోకి నేరుగా వెళ్లి కూడా రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ నాటికి అన్నీ వివాదాలను పరిష్కరించి భూములను పక్కాగా డిజిటలైజేషన్ చేయాలని ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. ఈ గడువులోగా రైతులు సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధమవుతోంది. రైతులకే కాకుండా రియల్ ఎస్టేట్ భూములకు కూడా దీని వల్ల లాభం జరగనుంది. రియల్ ఎస్టేట్ వివాదాలు కూడా పరిష్కారం కావడం వల్ల భూమలు రిజిస్ట్రేషన్లు పెరుగుతాయి. దీని వల్ల ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖకు ఆదాయ పెరగుతుంది.

## ఆర్ఆర్‌బీ రైల్వే ఉద్యోగాల రాత పరీక్షల
# తేదీలు వచ్చేశాయ్..

**కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఇటీవల వరుస ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో యేళ్లుగా రైల్వే ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులు అన్ని పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పోస్టుల రాత పరీక్షల తేదీలను మాత్రం RRB అప్పట్లో విడుదల చేయలేదు.**

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని రైల్వే మంత్రిత్వ శాఖ.. 2025లో పలు రైల్వే ఉద్యోగ నోటిఫికేషన్లు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (RRB) విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉద్యోగాలకు ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తులు కూడ ముగిశాయి. ఈ క్రమంలో తాజాగా పలు ఆర్ఆర్‌బీ నోటిఫికేషన్‌ల పరీక్ష తేదీలను విడుదల చేసింది. ఈ మేరకు ఆన్‌లైన్ విధానంలో జరిగే పలు రాత పరీక్షల షెడ్యూల్‌లను ఆర్ఆర్‌బీ అధికారిక




వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. దేశ వ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో ఖాళీల భర్తీకి విడుదల చేసిన **ఆర్ఆర్‌బీ రైల్వే పరీక్షలు ఏయే తేదీల్లో ఎప్పుడెప్పుడు జరుగుతాయంటే..** 434 పారా మెడికల్ పోస్టులకు రాత పరీక్షలు మార్చి 10 నుంచి 12 వరకు ఆన్‌లైన్ విధానంలో జరగనున్నాయి. 6,238 ఉద్యోగాల భర్తీకి విడుదల చేసిన టెక్నీషియన్ గ్రేడ్ 1 సిగ్నల్, టెక్నీషియన్ గ్రేడ్ 3 పోస్టులకు రాత పరీక్షలు మార్చి 5 నుంచి 9 వరకు జరుగుతాయి. 9,970 పోస్టుల భర్తీకి అసిస్టెంట్ లోకో పైలట్ పరీక్షలు ఫిబ్రవరి 16 నుంచి 18 వరకు జరుగుతాయి. 2,569 పోస్టులకు విడుదల చేసిన జూనియర్ ఇంజినీర్, డిపోర్ట్ మెటీరియల్ సూపరిటెండెంట్, కెమికల్ అండ్ మెటలార్జికల్ అసిస్టెంట్ (జేఈ/డీఎంఎస్/సీఎంఏ) నోటిఫికేషన్‌కు రాత పరీక్షలు ఫిబ్రవరి 19, 20, మార్చి 3 తేదీల్లో జరుగుతాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం తమ ప్రిపరేషన్ సాగించవల్సి ఉంటుంది. అయితే ఆయా పరీక్షలకు 10 రోజుల ముందు ఎగ్జామ్స్‌కు సంబంధించిన సిటీ వివరాలు తెలిపేందుకు సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లు విడుదల చేస్తారు. ఆ తర్వాత పరీక్షకు సరిగ్గా నాలుగు రోజుల ముందు అడ్మిట్ కార్డులను అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేస్తుంది. అభ్యర్థులు ఈ మేరకు అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవల్సి ఉంటుందని రైల్వే బోర్డు తెలిపింది.

## అనంతపురం, చిత్తూరు, ఏలూరు కోర్టులకు బాంబు బెదిరింపులు

**అనంతపురం, చిత్తూరు:** ఏపీలోని అనంతపురం, చిత్తూరు, ఏలూరు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. కోర్టుల్లో ఉన్న



న్యాయంవాదంలు, కక్షదారులను బయటకు పంపించి తనిఖీలు చేపట్టారు. ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు అనంతపురం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి భీమా రావు తెలిపారు. మెయిల్ ద్వారా వచ్చిన లేఖలను న్యాయాధికారులు పోలీసులకు అందించారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు చిత్తూరు జిల్లాలోని మిగిలిన కోర్టుల్లోనూ తనిఖీలు చేపట్టారు.

# ప్రజలకు రేవంత్ సర్కార్ సంక్రాంతి గిఫ్ట్..

**ఆ నెలలో రెండోవిడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ!**

**సంక్రాంతి పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం మరో గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని స్వయంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.**

సంక్రాంతి వేళ రాష్ట్ర ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో ఏప్రిల్ నెల నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం కింద ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లను నిర్మించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి వ్యక్తికి సొంతింటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి సవంత్సరం 2 విడతలుగా ఇళ్ల మంజూరు కొనసాగుతుం




దన్నారు. అలాగే ఇళ్లు మొదటు పెట్టిన ప్రతి ఒక్కరికి బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఇతర ఎమ్మెల్యేలు సైతం రాష్ట్రంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేయాలని తన దృష్టికి తీసుకొచ్చినట్టు ఆయన తెలిపారు. దాంతో పాటు ఇంతకు ముందు గృహ జ్యోతి కింద మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ్నాన్ని కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. వాటిపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని ఆయన చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం కడితే కమీషన్ వస్తుందని ఆలోచించిన గత ప్రభుత్వం.. పేదవాడి సొంతింటి కళను మాత్రం పట్టించుకోలేని విమర్శించారు. గృహ నిర్మాణ శాఖను సైతం నాశనం చేసిందని ఫైర్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందన్నారు.

## భారతదేశంలో తయారు చేసే ప్రతిదీ, ప్రపంచం కోసమే అయ్యి ఉండాలి : ప్రధాని మోదీ

**కాలక్రమేణా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వాడకం పెరుగుతోంది. ఇంతలో, 2026 ఫిబ్రవరిలో భారతదేశంలో AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 నిర్వహించేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సమ్మిట్‌ను ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం (జనవరి 08) ఉదయం లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో భారత AI స్టార్టప్‌లతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.**

కాలక్రమేణా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వాడకం పెరుగుతోంది. ఇంతలో, 2026 ఫిబ్రవరిలో భారతదేశంలో AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 నిర్వహించేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సమ్మిట్‌ను ప్రారంభిస్తారు. ఈ




నేపథ్యంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం (జనవరి 08) ఉదయం లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో భారత AI స్టార్టప్‌లతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వచ్చే నెలలో మనదేశంలో జరగనున్న ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 కి ముందు, సమ్మిట్‌లో AI for ALL: గ్లోబల్ ఇంపాక్ట్ ఛాలెంజ్‌కు అర్హత సాధించిన 12 భారతీయ AI స్టార్టప్‌లు రౌండ్‌టేబుల్‌కు హాజరయ్యాయి. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తమ ఆలోచనలను, పనిని ప్రదర్శించాయి. ఈ స్టార్టప్‌లు భారతీయ భాషా ఫౌండేషన్ మోడల్‌లు, బహుభాషా LLMలు, స్పీచ్-టు-టెక్స్ట్, టెక్స్ట్-టు-ఆడియో, టెక్స్ట్-టు-వీడియో వంటి విభిన్న రంగాలలో పనిచేస్తున్నాయి. ఇ-కామర్స్, మార్కెటింగ్, వ్యక్తిగతీకరించిన కంటెంట్ సృష్టి కోసం జనరేటివ్ AIని ఉపయోగించి 3D కంటెంట్; పరిశ్రమలలో డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడానికి ఇంజనీరింగ్ సిమ్యులేషన్‌లు, మెటీరియల్ పరిశోధన, అధునాతన విశ్లేషణలు, ఆరోగ్య సంరక్షణ, వైద్య పరిశోధన, ఇతర వాటితో సహా పలు స్టారప్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరగనున్న ఈ AI ఇంపాక్ట్ 2026 సమ్మిట్‌లో దాదాపు 15 దేశాల నుండి 100 మందికి పైగా ప్రపంచ జజూలు, దేశాధినేతలు పాల్గొంటారు. ఈ సమ్మిట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ప్రభావం గురించి చర్చించనున్నారు. ఫిబ్రవరి 19న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ శిఖరాగ్ర సమావేశాన్ని ప్రారంభిస్తారు. అదే రోజు జజూలతో సమావేశం కూడా జరుగుతుంది. శిఖరాగ్ర సమావేశానికి ముందు, ఫిబ్రవరి 18న ప్రధానమంత్రి మోదీ స్వయంగా ఆతిథ్యం ఇచ్చే విందు జరుగుతుంది. దీనికి పాల్గొనే అనేక దేశాల దేశాధినేతలు, నాయకులు హాజరవుతారు. ఈ నేపథ్యంలోనే సమ్మిట్ ఏర్పాట్లపై ప్రధాని మోదీ సమీక్ష నిర్వహించారు. దేశంలో కృత్రిమ మేధస్సు పర్యావరణ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో భారతదేశం బలమైన నిబద్ధతను AI స్టార్టప్‌లు ప్రశంసించాయి. AI రంగం వేగవంతమైన వృద్ధి, విస్తారమైన భవిష్యత్తు సామర్థ్యాన్ని ప్రధాని మోదీకి వివరించారు. కృత్రిమ మేధస్సు ఆవిష్కరణ, విస్తరణ గురుత్వాకర్షణ కేంద్రం భారతదేశం వైపు మారడం ప్రారంభించిందని పేర్కొన్నారు. భారతదేశం ఇప్పుడు AI అభివృద్ధికి బలమైన, అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తుందని, దేశాన్ని ప్రపంచAI పటంలో దృఢంగా ఉంచుతుందని స్టార్టప్ సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక దిశానిర్దేశం చేశారు. సమాజంలో పరివర్తన తీసుకురావడంలో కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యతను తెలియజేశారు. వచ్చే నెలలో భారతదేశం ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్‌ను నిర్వహిస్తుందని, దీని ద్వారా దేశం సాంకేతిక రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం AIని ఉపయోగించుకుని పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తోందని ఆయన తెలిపారు. భారతదేశ భవిష్యత్తుకు స్టార్టప్‌లు,AI వ్యవస్థాపకులు సహ నిర్మాతలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. కొత్త ఆవిష్కరణలు, పెద్ద ఎత్తున అమలు రెండింటికీ దేశం అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని అన్నారు. "భారతదేశంలో తయారు చేసే ప్రతిదీ, ప్రపంచం కోసమే అయ్యి ఉండాలి" అనే స్ఫూర్తిని ప్రతిబింబించే ఒక ప్రత్యేకమైన AI నమూనాను భారతదేశం ప్రపంచానికి అందించాలని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశంపై ప్రపంచం ఉంచిన నమ్మకమే దేశానికి అతిపెద్ద బలం అని ప్రధానమంత్రి అన్నారు. భారతీయ AI నమూనాలు నైతికంగా, నిష్పాక్షకంగా, పారదర్శకంగా, డేటా గోప్యతా సూత్రాలపై ఆధారపడి ఉండేలా చూసుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. భారతదేశం నుండి ప్రపంచ నాయకత్వం కోసం స్టార్టప్‌లు పనిచేయాలని, భారతదేశం ప్రపంచవ్యాప్తంగా సరసమైన AI, సమ్మిళితమై AI, పొదుపు ఆవిష్కరణలను ప్రోత్సహించగలదని ఆయన అన్నారు. భారతీయ AI నమూనాలు విభిన్నంగా ఉండాలని, స్థానిక, స్వదేశీ కంటెంట్, ప్రాంతీయ భాషలను ప్రోత్సహించాలని కూడా ప్రధాని మోదీ సూచించారు. ఈ సమావేశంలో అవతార్, భారత్‌జెన్, ఫ్రాక్టల్, గాన్, జెన్లూప్, గ్నాని, ఇంటెల్లిహెల్త్, సర్వమ్, శోధ్ AI, సోకెట్ AI, టెక్ మహీంద్రా, జెంటీక్ వంటి భారతీయ AI స్టార్టప్‌ల జజూలు, అధిపతులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి జితిన్ ప్రసాద కూడా పాల్గొన్నారు.

## అల్పపీడనం ఎఫెక్ట్.. తెలుగు రాష్ట్రాల్లో శుక్రవారం
# వాతావరణం ఎలా ఉంటుంది..

**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి.. శుక్రవారం రాత్రి నాటికి తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఒకవైపు చలి.. మరోవైపు అల్పపీడనం నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో వాతావరణం ఎలా ఉంటుందో ఈ కథనంలో తెలుసుకుందాం..**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి.. శుక్రవారం రాత్రి నాటికి తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఒకవైపు చలి.. మరోవైపు అల్పపీడనం నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణం ఎలా ఉంటుందో ఈ కథనంలో తెలుసుకుందాం..




అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆగ్నేయ బంగాళాఖాతం, భూమధ్యరేఖ తూర్పుహిందూ మహాసముద్రం నైరుతి, దాని ప్రక్కనే ఉన్న ప్రాంతాలలో గత 6 గంటల్లో 20 కి.మీ వేగంతో దాదాపు పశ్చిమ-వాయువ్య దిశగా కదిలిన నిన్నటి తీవ్ర అల్పపీడనం, ఈరోజు, జనవరి 8, 2026న ఉదయము 0830 గంటలకు నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న తూర్పు భూమధ్యరేఖ హిందూ మహాసముద్రం మీదుగా, 5.5ఔఉత్తర అక్షంశం, 84.8ఔతూర్పు రేఖాంశం దగ్గర, పొట్టువిల్ (శ్రీలంక)కి తూర్పు-ఆగ్నేయంగా 360 కి.మీ., హంబన్‌టోట (శ్రీలంక)కి తూర్పు-ఆగ్నేయంగా 410 కి.మీ., బట్టికలోవా (శ్రీలంక)కి తూర్పు-ఆగ్నేయంగా 420 కి.మీ., ట్రింకోమలీ (శ్రీలంక)కి ఆగ్నేయంగా 520 కి.మీ., కరైకల్ (పుదుచ్చేరి)కి ఆగ్నేయంగా 810 కి.మీ, చెన్నై (తమిళనాడు)కి ఆగ్నేయంగా 980 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది రాబోయే 36 గంటల్లో నైరుతి బంగాళాఖాతం మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా ప్రయాణించి, రేపు సాయంత్రం/రాత్రి సమయంలో, అంటే 2026 జనవరి 9న హంబన్‌టోట, కల్మునై మధ్య శ్రీలంక తీరాన్ని దాటే అవకాశం ఉంది.

# ఫిట్నెస్ లేని పడవలపై ప్రమాదకరమైన ప్రయాణం. మాదిపాడు తాడువాయి గింజుపల్లి





- జడ్పీ అధికారులు ఫిట్నెస్ లేదన్న సీట్ చేస్తారు
- పోలీస్ అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తారు.
- ఫిట్టర్స్ కావాలంటే రెండు మూడు లక్షలు ఖర్చు
- ఎలాంటి అనుమతులు లేకుండ తిప్పుకోవాలంటే నెలకి 10,000 ఇస్తే చాలు.
- జడ్పీ కి నెలకు ఒక్కో పడవకు పదివేలు
- పోలీస్ శాఖకు నెలకు ఒక్కొక్క పడకు పదివేలు చెల్లిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి .
- మాదిపాడు, గింజపల్లి, తాడువాయి, ప్రాంతాల్లో

ఫిట్నెస్ లేని పడవల ప్రయాణం.

**అచ్చంపేట జనవరి 9 ప్రజలకి చేరువ**

నదీ పరివాహక ప్రాంతంలో, పల్నాడు కృష్ణా జిల్లాను కలుపుతూ పడవలు బల్లకట్టులు నిర్వహిస్తున్నారు. మాదిపాడు, గింజుపల్లి, తాడువాయి, చామర్రు, కోగంటి వారి పాలెం, పరిసర ప్రాంతాల్లో తిప్పే పడవలు నిత్యం రద్దీగా ఉంటాయి. ఎలాంటి సేఫ్టీలు లేకుండా, ఎక్కువ మంది ప్రజలను ఎక్కించి, అవతలి వైపుకు తరలిస్తుంటారు. ప్రతి సంవత్సరం జడ్పీలో పడవలకు సంబంధించి పాటలు పెట్టి, టికెట్ ధరలు నిర్ణయించి సంబంధిత సేఫ్టీలను ఏర్పాటు చేసుకొని, ఫిట్నెస్ కలిగి ప్రయాణం చేయాలని జెడ్పీ నిబంధనలు చేశారు. కొత్తగా కొనుగోలు చేసిన పడవకి ఫిట్నెస్ ఉంటుంది తప్ప రానున్న రోజుల్లో ఫిట్నెస్ కావాలంటే కష్టతరంగా మారింది. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో పడవలకు సంబంధించి ఫిట్నెస్ ఇస్తారు. సుమారు లక్ష నుంచి రెండు మూడు లక్షల వరకు ఖర్చు అవుతుంది అనేది నానుడి. గత మాసంలో గింజుపల్లి పడవ మార్గమధ్యనికి వచ్చేసరికి ఇంజన్ పని చేయకపోవడంతో ప్రయాణికులతో సహా కిలోమీటర్ మేరా కొట్టుకుపోయిన సంఘటన నెలకొంది. స్థానికుల సాయంతో నిలిపారు. ఈ సంఘటన తెలిసిన తర్వాత ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అన్ని పడవలను అచ్చంపేట ఎంపీడీవో శ్రీనివాసరావు పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో కలిసి ఫిట్నెస్ లేని పడవలను దగ్గరుండి సీట్ చేశారు. స్థానిక నేతల ప్రోత్బలంతో మరుసటి రోజు నుంచే ఫిట్నెస్ లేకుండా సారంగ సర్టిఫికెట్లు లేని వారితో పడవ ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు పలు పత్రికల్లో ప్రచురమవడంతో ఎంపీడీవో శ్రీనివాసరావు పోలీసులకు వివరించారు. సిస్ చేసిన పడవలు యధావిధిగా కొనసాగుతున్నాయి తగు చర్యల నిమిత్తం తమరు కోరడమైనదని శ్రీనివాసరావు వివరించారు. ముడుపుల ముట్టిన అధికారులు ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతూ, సరైన ఫిట్నెస్ లేని పడవలు ఓవర్లోడుతో ప్రయాణం చేసే పడవలు, సేఫ్టీలు లేకుండా నిబంధనలు పాటించకుండా నడిపే పడవలపై చర్యలు తీసుకోకుండా, దొరికిందే అదునుగా నెలవారీ మాములు పెట్టుకొని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్,ఎస్పీ, గుంటూరు జడ్పీ సీఈవో సంబంధిత శాఖ ఉన్నత అధికారులు ఈ విషయమై ప్రత్యేక చొరవ తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు ప్రజలు కోరారు.

# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు.

**ప్రజలకి చేరువ**



మండల పరిధిలోని 75 తాళ్లూరు శ్రీ వివేకానంద విద్యానికేతన్ లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులచే హరిదాసు వేషధారణ, విద్యార్థులచే ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శిరీష గంగిరెద్దులకు హరిదాసులకు ధాన్యాలు వేశారు. భోగి మంటలు పొంగళ్ళు,గంగిరెద్దులు, కర్ర సాము, భోగి పళ్ళు కార్యక్రమాలు చేపట్టారు. ఎంతో సంబరంగా సంక్రాంతి వేడుకలు పాఠశాలలో నిర్వహించారు. వివిధ వేషధారణలో విద్యార్థులు అలరించారు. జడ్పీహెచ్ఎం రమణ పాల్గొన్నారు.

# తల్లి బిడ్డక్షమం..బలమైన ఆహారంతోనే సాధ్యం.. మాగులూరి.

**ప్రజలకి చేరువ**




గర్భిణీలకు బలమైన ఆహారం అందించడం ద్వారా పుట్టబోయే బిడ్డ తల్లి క్షమంగా ఉంటారని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వలిగొండ రెడ్డి అన్నారు. శుక్రవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహారాన్ని అందించారు. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించారు. గత ఐదు సంవత్సరాలుగా మాగులూరి ఫౌండేషన్ సేవలు రాష్ట్రం నలుమూలలా విస్తరించాయి. ప్రవాసాంధులు మాగులూరి భాను ప్రకాష్ తన కష్టార్జితంతో కొంత సమాజ సేవ చేద్దామనే ఉద్దేశంతో ఈ సేవ కార్యక్రమాలు చేపట్టారని పలువురు నాయకులు ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి సమాజ సేవకు పాటుపడాలని భాను ప్రకాష్ కాంక్షంచారు.

# అమరావతి పేరు చెప్పే అర్హత కూడా జగన్‌కు లేదు

- డాక్టర్ జాస్తి వీరాంజనేయులు
- అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ )

**ప్రజలకి చేరువ**





నిన్న ప్రెస్ మీట్ లో అమరావతి రాజధాని గురించి మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ ) డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మీడియాతో మాట్లాడుతూ గడిచిన 2019 వ సంవత్సరం నుంచి 2024 వ సంవత్సరం వరకు ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రి హోదాలో రాజధాని అమరావతి లోనే కార్య కలాపాలను కొనసాగించి అమరావతి రైతులను మహిళలను ఇబ్బందులకు గురిచేసి వారి పైన లాఠీ చార్జి చేసి అనేక కేసులు వేయించి చిత్రహింసలకు గురిచేసిన మీరు అమరావతి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు అదే అమరావతిలో సెంటు భూమి పేరుతోటి ఎంతోమంది దళితులకు పేదవారికి స్థలాలను ఇచ్చారు మీరు అంటే ఏ ఉద్దేశంతో దళితులకు పేదవారికి అమరావతిలో స్థలాలు ఇచ్చారు ఇదే అమరావతిలో ఉన్న శాసనసభలో ఎన్నో శాసనాలు చేశారు మూడు రాజధానులు అని మూడు ముక్కలాట ఆడి ఆంధ్రప్రదేశ్ కు నేటికీ కూడా పూర్తిస్థాయి రాజధాని లేకుండా చేసిన ఘనత మీకే దక్కింది ఐదు కోట్ల మంది ప్రజలు ఆస్తి రాజధాని అటువంటి రాజధాని పైన మళ్లీ అక్కస్సుతో నదీ తీరాన రాజధాని కడుతున్నారని మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉంది రాజధాని లేక యువతకు ఉపాధి లేక ఉద్యోగాలు లేక రాష్ట్రానికి ఆదాయం లేక ఇప్పటికి 11 సంవత్సరాలు దాటిపోయినది ఇంకా ఎన్ని సంవత్సరాలు ప్రజలు బాధపడుతూ ఉండాలి సమాధానం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పాలి కూటమి ప్రభుత్వ రథసారధి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అమరావతి రాజధాని అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు వస్తూ ఉన్న నేపథ్యంలో గత రెండు రోజులుగా రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కి సుమారుగా 700 ఎకరాల భూమిని రాజధాని అమరావతి కోసం రైతుల ఇస్తున్న నేపథ్యంలో దాన్ని చూసి ఓర్చుకోలేక కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎక్కడ మంచి పేరు వస్తుందో అన్న అక్కసుతో మళ్లీ రాజధాని అమరావతి పైన విషం చిమ్మే ప్రయత్నం చేయటం బాధాకరం దురదృష్టకరం ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తప్పును తెలుసుకొని అమరావతి రాజధానిని స్వాగతించాలి లేకపోతే భవిష్యత్తులో వైసీపీ మనుగడే కష్టసాధ్యంగా మారే ప్రమాదం పొంచి ఉంది అమరావతి అనేది అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన నగరం సాక్షత్తు దేవతల రాజధానిగా కొలువై ఉన్న ప్రాంతం స్వయాన ఇంద్ర దేవుడు చేత ప్రతిష్టించిన అమరేశ్వరుడు ఉన్న ప్రాంతం ప్రధమ ఆరామంగా విరాజిల్లుతున్న ప్రాంతం శైవ క్షత్రంతో పాటు బౌద్ధ జైన శాతవాహనులు పాలించిన ప్రాంతం అని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు భారతదేశంలో ఎన్నో నగరాల ప్రక్కనే జీవనదులు ఉన్నాయి అవన్నీ అద్భుతంగా అభివృద్ధి చెంది ఉన్నాయి ప్రపంచంలోనే ఎన్నో నగరాల ప్రక్కనే నదులు సముద్రాలు ఉన్నాయి అవన్నీ అద్భుతంగా అభివృద్ధి చెంది ఉన్నాయి .

# కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు.

- చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి.
- సంయుక్త బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలి.
- గ్రామ, మండల, డివిజ స్థాయి కమిటీలు అప్రత్తంగా ఉండాలి జిల్లా కృతిక శుక్లా ..

**ప్రజలకి చేరువ**




కోడి పందేలు నివారణ పైన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ,ఎస్పీ కృష్ణారావు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ కోడి పందేలు నిర్వహించే వారిపై జంతు హింస నిరోధక చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని వెల్లడించారు. కోడి పందేలు జరిగే అవకాశాలు ఉన్న ప్రదేశాలను గమనించాలన్నారు. శనివారం అన్ని గ్రామాల్లో దండోరా వేయించాలని ఆదేశించారు. గత ఏడాది నమోదు అయిన కేసులు, చేపట్టిన చర్యలు అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయి కమిటీలను వెంటనే రెవెన్యూ, పోలీస్, పశు సంవర్ధక శాఖ, పంచాయతీరాజ్ శాఖ లతో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో పోస్టర్లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని చెప్పారు. పందేలు నిర్వహించే వారిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలన్నారు. చట్ట ప్రకారం చర్యలు చేపట్టి, బైండ్ ఓవర్ చేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో బృందాలు ఏర్పాటు చేశామని ఎస్పీ కృష్ణరావు తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల పట్టణ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయల నిధులు

**బాపట్ల జనవరి 9ప్రజలకి చేరువ**

కొత్త సంవత్సరంలో సరికొత్త ప్రగతితో బాపట్ల పురపాలక సంఘంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందమైన నగరంగా బాపట్లను ఆవిష్కృతం చేసే క్రమంలో ఆయా నిధులను వెచ్చించేందుకు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని నిధులను సమకూర్చటంతో పాటు, పట్టణ పరిధిలో అన్ని మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతున్నారు. లక్ష జనాభా కు సమీపంలో ఉన్న జిల్లా కేంద్రం బాపట్లను అన్ని విధాల అభివృద్ధి చేసే అవకాశాలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే కొత్త ఏడాదిలో తొలిసారిగా బాపట్ల పురపాలక సంఘానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తో కలసి బాపట్ల విజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే బాపట్ల పురపాలక సంఘంలో గత ఏడాది పాతిక కోట్ల రూపాయల పైచిలుకు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటం జరిగిందని చెప్పారు. రోడ్ల నిర్మాణం, అందమైన పార్కులు, చెత్త సేకరణకు సంబంధించి దాదాపు 8 కోట్లతో నిర్మాణాత్మకమైన ప్రణాళిక అమలు చేయడం జరిగింది. సెంట్రల్ లైటింగ్ , గ్రీనరీ కోసం కోటి రూపాయల వరకు వెచ్చించారు. తాజాగా ఒక దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని మంచినీటి పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వం మంజూరు చేసిన మూడు కోట్ల రూపాయలతో తాజాగా టీచర్స్ కాలనీ లో బైపాస్ రోడ్డు ను కలుపుతూ కోటి రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. చిల్లర గొల్లపాలెం కాలనీలో డ్రైనేజీల నిర్మాణం కోసం 30 లక్షలు కేటాయించారు. రాజీవ్ గాంధీ కాలనీలో డ్రైన్ల ఏర్పాటుకు 50 లక్షలు, 11వ వార్డు శ్రీనివాసన్ నగర్ కాలనీలో 10 లక్షలు డ్రైనేజీల అభివృద్ధికి వెచ్చించబోతున్నారు. వివేకానంద కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి పది లక్షలు, పాలిటెక్నిక్ కళాశాల వద్ద బీటీ రోడ్ల కోసం కోటి రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. భవిష్యత్తులో బాపట్ల పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించేందుకు కృషి జరుగుతున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల అభివృద్ధికి నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, పురపాలక మంత్రి నారాయణ , మంజూరుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.



# దాడి కేసులో నిందితుడి అరెస్టు

**ప్రజలకి చేరువ**



ఈ నెల 7వ తేదీన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో శంకర్ అనే వ్యక్తిపై బీరు బాటిల్‌తో దాడి చేసిన ఘటనకు సంబంధించి, ఇస్మాయిల్ అనే వ్యక్తిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన టూటౌన్ సీఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దర్యాప్తు కొనసాగించారు. విచారణలో భాగంగా దాడికి పాల్పడిన నిందితుడు ఇస్మాయిల్‌ను (09-01-2026) పోలీసులు అరెస్టు చేశారు.అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు పోలీసులు వెల్లడించారు. దాడి ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తూ కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు

# విద్యాశాఖాధికారిని కలిసిన యుటిఎఫ్ కనిగిరి నూతన నాయకత్వం







**కనిగిరి : ప్రజలకి చేరువ**

కనిగిరి మండలం యుటిఎఫ్ నూతన నాయకత్వం మండల విద్యాశాఖాధికారి గార్లు డివి సుబ్బారావు మరియు యు నారాయణ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలను వారికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం కోటయ్య, పట్నం నరసింహం మాట్లాడుతూ కార్యాలయము యొక్క పని బయట వ్యక్తులకు కాకుండా కార్యాలయములోనే జరిగేటట్లు చూడాలని, సర్వీస్ రిజిస్టర్ లో నమోదు లు కార్యాలయము సిబ్బందితోనే పూర్తి చేయించాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులు సెలవు పెట్టిన సందర్భంలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని, వేసవి సెలవులలో పదవ తరగతి పరీక్షల విధులకు మరియు ఎన్నికల విధులకు సంబంధించిన సంపాదిత సెలవులను వారి వారి సర్వేసు రిజిస్టర్లో నమోదు చేయాలని, ఉపాధ్యాయ సంఘాలతో ప్రతి మూడు నెలలకు ఒకసారి సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా, రాష్ట్ర కౌన్సిలర్ ఎం రాము, జిల్లా కార్యదర్శి టి రమణారెడ్డి, సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్ రెడ్డి, కే కృష్ణమూర్తి, వి మాలకొండ రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు షేక్ షరీఫ్, కోశాధికారికేవి బాలకృష్ణ, సాహెూ అధ్యక్షులు కే కృపారావు, జి స్వప్న, ముక్కు తిరుపతిరెడ్డి, మల్లికార్జున్, బి రుశేంద్ర, యు రమణయ్య, మూలే రమణారెడ్డి పి శ్రీనివాసులు కే హరికృష్ణ రెడ్డి, బి వెంకటస్వామి, టి రాజేష్, ఎస్ తిరుపతి, డి రాము, వి కల్పనా జ్యోతి, షేక్ షాహిద్, ఏం లక్ష్మనరసమ్మ, ఆర్ కాశయ్య పి తిరుపతయ్య, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ ది లారీ

## ఏలూరు జిల్లా..ఆగిరిపల్లిలో జిల్లా సివిల్ సప్లై అధికారి (డిఎస్ ఓ) విలియమ్స్ తనిఖీలు

**ప్రజలకి చేరువ**



7 వేల కిలోలా రేషన్ బియ్యాన్ని సీజ్ చేసిన డిఎస్వో విలియమ్స్ మినీ లారీని చేజ్ చేసి పట్టుకుని సీజ్ చేసిన డిఎస్ ఓ...పరారీలో నిందితుడు మహమ్మద్ రఫీ గతంలో బాపట్ల జిల్లా సివిల్ సప్లై అధికారిగా విధులు నిర్వహించిన బి. విలియమ్స్ బాపట్లలో ఉత్తమ జిల్లా అధికారిగా అవార్డు తీసుకున్నారు

# అరాచకం సృష్టించడం జగన్ విధానమే

## - రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య

**ప్రజలకి చేరువ**



ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అరాచక పాలనతో అతలాకుతలం చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఈరోజు ఓటమి భయంతో నీతులు మాట్లాడడం అత్యంత విడ్డూరంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

నిన్న జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంపై ఆయన ఘాటుగా స్పందించారు. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేయడం, ఆయన పాలనపై ప్రజలకు ఉన్న అసహ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని సుబ్బయ్య వ్యాఖ్యానించారు.రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిన అరాచక పాలనకు ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, అయినప్పటికీ ఇప్పటికీ బాధ్యతలేని వ్యాఖ్యలు చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడటం దురదృష్టకరమన్నారు. ఓటమిని అంగీకరించకుండా ప్రజల తీర్పును తక్కువ చేసి మాట్లాడటం జగన్ రాజకీయ సంస్కృతిని మరోసారి బయటపెట్టిందని విమర్శించారు.ఇంకైనా జగన్మోహన్ రెడ్డి తన రాజకీయ వైఖరిని మార్చుకుని, ప్రజాస్వామ్య విలువలను గౌరవించే విధంగా ప్రవర్తించాలని ఎం. సుబ్బయ్య హితవు పలికారు. ప్రజల తీర్పును స్వీకరించి, రాష్ట్ర శ్రేయస్సు కోసం బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తేనే సమాజానికి మేలు జరుగుతుందన్నారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవలు






**కందుకూరు : ప్రజలకు చేరువ**

37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈరోజు అనగా తేదీ 09.01.2026 న కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వారి కార్యాలయము నందు స్కూల్ మరియు కాలేజీ బస్సు డ్రైవర్లకు మరియు ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి శ్రీమతి టీవీ నాగలక్ష్మ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వారికి వినూత్నంగా కథ రూపంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి అర్థమయ్యేలా వివరిస్తూ రహదారి భద్రత పై అవగాహన కలిగేలా వివరించడం జరిగినది. స్కూల్ మరియు కాలేజి డ్రైవర్ సోదరులందరూ కూడా పిల్లలు బస్సు దిగిన తర్వాత సురక్షతంగా రోడ్డు దాటారా లేదో చూసుకున్న తర్వాత మాత్రమే బస్సులు డ్రైవ్ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్ సోదరులనుదేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ మీయొక్క వాహనమునకు సంబంధించిన ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని అదేవిధంగా మితిమీరిన వేగంతో వాహనం నడపరాదని, డ్రైవర్ పక్కన ఎక్స్ట్రా సీటింగ్ ని తొలగిస్తామని, మద్యం సేవించకుండా వాహనం నడుపుతామని, ఎక్కువమంది ప్రయాణికులు ఎక్కించమని బస్ మరియు ఆటో డ్రైవర్ సోదరులందరి చే ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవీఐ జె అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ బస్సు మరియు ఆటో డ్రైవర్ల వయస్సు రీత్యా అందరూ కూడా ప్రతినెల మీయొక్క కంటి పరీక్షలు మరియు బిపి,షుగర్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రతి ఒక్క డ్రైవర్ మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా ప్రతిరోజు 8 గంటలసేపు నిద్ర పోవాలని తెలియచేశారు. అలాగే ఎక్కువమంది ఆటో డ్రైవర్లు మరియు బస్ డ్రైవర్లు వాహనం నడుపు సమయంలో ఒక్క చేత్తో స్టీరింగ్ ను వాడటం గమనించడం జరిగింది అలా వాహనం నడుపుట వల్ల వాహనం అదుపు తప్పి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు : డీఎస్పీ

**కందుకూరు : ప్రజలకి చేరువ**




పేకాట మరియు కోడి పందేలు నిర్వహించే వారికి మరియు పాల్గోనే (ఆడే) వారికి కందుకూరు పోలీసుల వారి హెచ్చరిక జూదం మరియు కోడి పందేలు చట్ట విరుద్ధమైన నేరాల వీటికి జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుంది.జూదం లేదా కోడి పందేలను నిర్వహించడం, పాల్గొనడం, ప్రోత్సహించడం నేరంగా పరిగణించబడుతుంది.కోడి పందేలు జంతు క్రూరత్వానికి దారితీస్తాయి మరియు జంతు క్రూరత్వ నివారణ చట్టం కింద నేరం.కోడి పందేలపై బెట్టింగ్ చేయడం, పేకాట, పాచికల ఆటలు, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల వంటి అన్ని రకాల జూదాలు నిషేధించబడ్డాయి.తమ స్థలాల్లో జూదం లేదా కోడి పందేలు జరగనిచ్చిన భూమి / ఇంటి యజమానులు కూడా నిందితులుగా చేర్చబడతారు.ఈ కార్యకలాపాలకు ధనసహాయం, వాహనాలు, ఆశ్రయం కల్పించినవారిపై కూడా కేసులు నమోదు చేయబడతాయి.జూదానికి ఉపయోగించిన నగదు, మొబైల్ ఫోన్లు, వాహనాలు మరియు ఇతర వస్తువులు స్వాధీనం చేయబడతాయి.పునరావృత నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుని, నివారణ చర్యలు అమలు చేయబడతాయి.జూదం వల్ల ఆర్థిక నష్టం, కుటుంబ కలహాలు మరియు సామాజిక సమస్యలు ఏర్పడతాయి.కోడి పందేలు హింస, జంతు హింస మరియు అక్రమ బెట్టింగ్ వ్యవస్థలను ప్రోత్సహిస్తాయి.గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు మరియు ఇతర ప్రాంతాల్లో పోలీసు నిఘా పెంచబడింది.ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రత్యేక బృందాల ద్వారా దాడులు (రైడ్స్) నిర్వహించబడతాయి.మొబైల్ యాప్ల లేదా ఇంటర్నెట్ ద్వారా జరిగే ఆన్లైన్ జూదం కూడా నేరమే.పండుగలు, జాతరలు లేదా స్థానిక కార్యక్రమాల పేరుతో జూదం అనుమతించబడుతుందని ఎవరూ భావించకూడదు. సంబంధిత చట్టాల ప్రకారం మరియు ప్రత్యేక చట్టాలు) కేసులునమోదు చేయబడతాయి. అలవాటైన నేరస్తుల పేర్లు నిరంతర నిఘా జాబితాలో చేర్చబడతాయి.సులభంగా డబ్బు వస్తుందనే ఆశతో జూదానికి ఆకర్షితులు కావద్దని ప్రజలకు సూచన. చట్ట విరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వారు పోలీసులకు తెలియజేయాలి. సమాచారదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. ప్రజలు శాంతి భద్రతలు కాపాడుతూ, చట్టాన్ని గౌరవించి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి.చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకోబడతాయి.కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో కోడిపందాలు, పేకాట, తదితర అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేయటం జరిగింది, ఎంతటి వారి కైనా శిక్ష తప్పదు డ్రోన్ కెమెరాల ద్వారా అనునిత్యం కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

# కంది పంటను ధ్వంసం చేసిన అడవి జీవరాసులు

## - ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి




నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన కోరే హుస్సేన్ గ్రామంలోని అడవిఅంచున తన పట్టా భూమి సర్వే నంబర్ 18 మూడు ఎకరాల భూమిలో కంది పంటను సాగు చేయడం జరిగింది గత మూడు నాలుగు రోజులు గా అడవి జీవరాసులైన కడుతులు పందులు కంది పంటను పూర్తిగా ధ్వంసం చేయడం జరిగింది ఈ విషయాన్ని రైతు ఫారెస్ట్ అధికారులకు సమాచారం వారు సెక్షన్ ఆఫీసర్ భాగ్యమ్మ గారు వారి బృందం శుక్రవారం ఉదయం చేసిన పంటను పరిశీలించడం జరిగింది దాదాపు మూడు లక్షల విలువ ఉంటుందని వారు అంచనా వేశారు ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామని వారు అన్నారు

# హిందూ సంప్రదాయంతో సంక్రాంతి సంబురాలు

**ప్రజలకి చేరువ**

అమ్రాబాద్ మండలం బ్రహ్మగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలను సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్. శంకర్ రాథోడ్ తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన సంక్రాంతి సంబురాల్లో ఆయన మాట్లాడారు.ప్రస్తుత కాలంలో చిన్నారులకు పండుగల విశిష్టతను తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందని, అందుకే పాఠశాల స్థాయిలోనే పండుగల సంస్కృతిని ప్రత్యక్షంగా అనుభవించేటట్లు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిత్యం విద్యాబోధతో పాటు, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వేడుకలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన పెరుగుతుందని తెలిపారు. పల్లె ప్రాంతాల్లో సంక్రాంతి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గంగిరెద్దులు, హరిదాసుల నామస్మరణ, సంప్రదాయ వేషధారణలను విద్యార్థులు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించడంతో అందరి ప్రశంసలు అందుకున్నారు.